# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 357 పేజీలు - 6 శనివారం 16 నవంబర్ 2024


## నిర్మలా సీతారామన్‌తో ముగిసిన చంద్రబాబు భేటీ

**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్15:** కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌తో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ ముగిసింది. ఢిల్లీలోని నిర్మల నివాసంలో వీరిద్దరూ దాదాపు గంటసేపు పలు విషయాలపై చర్చించినట్లు తెలుస్తోంది.ముఖ్యంగా రాష్ట్రానికి రావాల్సిన నిధులపైనే చర్చ కొనసాగినట్లు సమాచారం. మరోవైపు ఇతర కేంద్ర మంత్రులనూ చంద్రబాబు కలుస్తారని వార్తలు వస్తున్నాయి.





## త్వరలోనే బిఆర్ఎస్ నుంచి మరిన్ని చేరికలు

- కాంగ్రెస్‌లో చేరేందుకు రెడీగా ఎమ్మెల్యేలు
- పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడి

**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్15:** కాంగ్రెస్ పార్టీలో త్వరలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల చేరికలు ఉంటాయని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడించారు.బీఆర్ఎస్ పార్టీలోని అగ్ర నాయకులు, మాజీ మంత్రులు హరీశ్ రావు, కేటీఆర్ ఒకే పార్టీలో ఉండరని ఈ సందర్భంగా ఆయన జోస్యం చెప్పారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి కేబినెట్ విస్తరణపై ఇప్పటికే సంప్రదింపులు పూర్తయ్యాయని తెలిపారు. తనకు, సీఎం రేవంత్ రెడ్డికి మధ్య మంచి సన్నిహిత సంబంధాలున్నాయన్నారు.

వివరాలు 2లో




## ఆదివాసీ మహిళ ముర్మును రాష్ట్రపతిని చేశాం

- గిరిజనులకు అత్యున్నత గౌరవం ఇచ్చిన ఘనత మాదే
- పీఎం జన్‌మన్ యోజన పథకం ఘనత ముర్ముదే
- బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా నివాళి
- బిర్సాముండా పేరిట పోస్టల్ స్టాంపు ఆవిష్కరణ
- ఆదివాసీలను గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయన్న మోడీ

**తొలి అక్షరం/పట్నా,నవంబర్15:** దేశ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఓ ఆదివాసీ మహిళకు తమ ప్రభుత్వం అత్యున్నత రాష్ట్రపతి పదవిని ఇచ్చి గౌరవించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆదివాసీ బిడ్డ ద్రౌపదీ ముర్మును రాష్ట్రపతిని చేయడం ఎన్డీఏ అదృష్టంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. మొదట్లో ఆ పదవికి ఆమె పేరును ప్రతిపాదించగానే ముర్మును భారీ మెజారిటీతో గెలిపించాలని బిహార్ సీఎం నితీశ్ కుమార్ దేశం మొత్తానికి పిలుపునిచ్చారని ప్రధాని గుర్తుచేసుకున్నారు. పీఎం జన్‌మన్ యోజన పథకం ద్వారా పనుల ప్రారంభ ఘనత ద్రౌపదీ ముర్ముదే అని కొనియాడారు. ఆదివాసీల కష్టాలను తీర్చేందుకు ఈ పథకం ద్వారా రూ.24వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని ప్రధాని నరేంద్రమోదీ వెల్లడించారు. బిహార్‌లో నిర్వహించిన సభలో ప్రధాని పాల్గొని ప్రసంగించారు. ఆదివాసీలు తమ సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ధర్తీ అబా భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా

వివరాలు 2లో

## సోయాబీన్‌కు రూ.7000 ఎంఎస్ ప్లస్ బోనస్ ఇస్తాం

- ఉల్లికి సరైన మద్దతు ధర నిర్ణయించేందుకు కమిటీ
- పత్తికి మద్దతు ధర ఇచ్చి రైతులను ఆదుకుంటాం
- మహా రైతులతో వీడియో కాల్‌లో' రాహుల్ గాంధీ



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, నవంబర్ 15:** మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ దూసుకుపోతుంది. అన్ని వర్గాల వారికి ఉపయోగపడేలా పథకాలు రచిస్తూ ముందుకు వెళుతోంది. ఆ పార్టీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ సైతం మహారాష్ట్ర ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో రాహుల్ గాంధీ మహారాష్ట్ర రైతులతో వీడియో కాల్ మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులు తమ బాధలను రాహుల్ గాంధీకి చెప్పుకుని ఆవేదన వ్యక్తం

వివరాలు 2లో

## రూ.2 లక్షలకు పైబడిన వాళ్ళకు రుణమాఫీ

రుణమాఫీపై త్వరలోనే ప్రకటన చేస్తాం వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల వెల్లడి






## ధాన్యం కొనుగోళ్లలో పారదర్శకత

- రైతులకు ఇబ్బంది రాకుండా చర్యలు
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

**తొలి అక్షరం/సిద్దిపేట,నవంబర్15:** వికారాబాద్ కలెక్టర్‌ను కొట్టడం తప్పే అంటున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అరెస్టులు చేయొద్దంటున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఓ కేంద్ర మంత్రి మాట్లాడే మాటలేనా అని ప్రశ్నించారు.

వివరాలు 2లో

## బీఆర్ఎస్ కార్యకర్తలపై కక్ష సాధింపు



- కాంగ్రెస్ కార్యకర్తలను వదిలేసి బీఆర్ఎస్ నాయకులనే జైల్లో వేశారు
- విలువైన భూములను వడ్డీపావుసేరులో గుంజుసుకునే ప్రభుత్వం
- లగచర్ల రైతన్నలతో కేటీఆర్ ములాఖత్

**తొలి అక్షరం/సంగారెడ్డి, నవంబర్ 15:** కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ కార్యకర్తలపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందని కావాలనే జైల్లో పెడుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. లగచర్లలో అధికారులపై దాడికి పాల్పడ్డ వారిలో కాంగ్రెస్ కార్యకర్తలు కూడా ఉన్నారని కేటీఆర్ తెలిపారు. సంగారెడ్డి జైల్లో లగచర్ల రైతన్నలతో కేటీఆర్ శుక్రవారం ములాఖత్ అయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. తమ భూములు తమకే ఉండాలని లగచర్ల రైతులు పోరాడుతున్నారు. మార్కెట్‌లో ఎకరం రూ. 70 లక్షల విలువ ఉన్న భూములను అడ్డికి పావుశేరుకు రియల్ ఎస్టేట్ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం గుంజేసుకుంటుందని రైతులు చెబుతున్నారు. కేవలం ఎకరం భూమి రూ. 10 లక్షలకు గుంజేసుకుంటున్నారని రైతులు బాధపడుతున్నారు. ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా రైతులు 9 నెలలగా పోరాటం చేస్తున్నారు. లగచర్ల, హకీంపేటతో పాటు మరో రెండు తండాల ఆడబిడ్డలు రోదిస్తున్నారు. కష్టపడి సాధించుకున్న తెలంగాణలో రేవంత్ రెడ్డి రాబందు మాదిరిగా వ్యవహరిస్తున్నారు. ఫార్మా కంపెనీలు కాలుష్యమని ఆయన ప్రచారం చేశారు. అదే ఫార్మాను కొడంగల్ తెస్తా..

వివరాలు 2లో

## కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండూ ఒక్కటే

- కాంగ్రెస్ పార్టీకి ఏటిఎంగా తెలంగాణ రాష్ట్రం
- కెసిఆర్ బాటలోనే సిఎం రేవంత్ రెడ్డి
- తిట్ల పురాణంతో తెలంగాణ పరువు తీస్తున్నారు
- పోలీస్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- చర్చల వ్యవహారం..కలెక్టర్‌పై దాడి వరకు వెళ్లింది
- మూసీ ప్రక్షాళనకు వ్యతిరేకం కాదు...
- పేదల ఇళ్లు కూల్చివేతకే తాము వ్యతిరేకం
- మూసీ పరివాహక ఇళ్లల్లో నేడు బిజెపి నేతల నిద్ర
- రైతులకు బోనస్ ఇస్తామని..బోగస్ చేశారు
- శిల్పకళావేదికలో 21 నుంచి 24 వరకు లోక్ మంథన్
- మీడియా సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్15:** మాజీ సిఎ కెసిఆర్ బాటలోనే.. రేవంత్‌రెడ్డి ప్రయాణిస్తున్నారని కిషన్‌రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ ల డిఎన్ఎ ఒక్కటేనని.. రెండు పార్టీలు డ్రామాలు ఆడుతున్నాయని మండిపడ్డారు. మాటలు, విమర్శలతో రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్, బిఆర్ఎస్ లతో తెలంగాణకు ఒరిగిందేమి లేదని కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ రాష్ట్రం ఏటిఎంగా మారిందని ఆరోపించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మరోసారి ఫైరయ్యారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే బస్తీ దావఖానాలు నడుస్తున్నాయని ఆయన చెప్పారు. శుక్రవారం మీడియాతో మాట్లాడిన

వివరాలు 2లో

## లగచర్ల ఘటనలో బీఆర్ఎస్ కుట్ర

### రైతులను రెచ్చగొడుతున్న కేటీఆర్, హరీశ్‌రావు : మంత్రి శ్రీధర్‌బాబు

**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్15:** లగచర్ల ఘటన బీఆర్ఎస్ పార్టీ కుట్రేనని, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు రైతులను రెచ్చగొడుతున్నారని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆరోపించారు. ఆర్థిక ఇబ్బందులూ ఉన్నా రైతులకు ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకుంటామని అన్నారు. ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసి తమకు అప్పగించారని విమర్శించారు. అయినా తాము నిధులు సమకూర్చుకుంటున్నామని చెప్పారు. హరీష్ రావు ఆందోళన పడాల్సిన అవసరం లేదన్నారు. ఈరోజు(శుక్రవారం) గాంధీభవన్‌లో మంత్రి శ్రీధర్ బాబు మీడియా సమావేశం

వివరాలు 2లో



## కేటీఆర్ నీ పొలిటికల్ డ్రామాలు ఆపు

### టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్ హితువు

**తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 15:** కేటీఆర్ నీ పొలిటికల్ డ్రామాలు ఆపాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్ హితువు పలికారు. మీరు పవర్ కోసం రాజకీయంగా దిగజారడం మంచిది కాదని ఫైర్ అయ్యారు. మీరు అధికారం కోసం ఎవరినైన వదిలిపెట్టరని అన్నారు. ఎవరి పైననైన దాడులు చేస్తారని అర్థం అయిందన్నారు. మీ రాజకీయం కోసం పొలిటికల్ గా ఎవరినైన వాడుకుంటారన్నారు. అధికారులపై దాడులు చేయడం దేశం మొత్తం చర్చ జరుగుతుందన్నారు. మీరు రాజకీయాలకు తెలంగాణ ప్రతిష్ట దిగజార్చకండి అన్నారు. మీ రాజకీయాలకు తెలంగాణ ప్రజలు చరమ గీతం పాడుతారన్నారు. రైతుల పేరు మీద గుండాలను పంపించి దాడులు చేయించారని మండిపడ్డారు. రైతుల మీద కేసులు పెట్టొద్దని ప్రభుత్వం చెప్పింది, వాళ్ళమీద కేసులు పెట్టలేదన్నారు. దాడులకు పురిగొల్పిన వాళ్లు, కారణమైన అల్లరి మూకలపై మాత్రమే కేసులు పెట్టారన్నారు. ఇప్పటి కైన పొలిటికల్ డ్రామాలు ఆపాలని కేటిఆర్ కు హితువు పలికారు.

## రాజ్యాంగానికి వ్యతిరేకంగా వక్ఫ్ బోర్డు

### కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ కొండా

**తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 15:** రాజ్యాంగానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ వక్ఫ్ బోర్డును తీసుకొచ్చిందని, సుప్రీంకోర్టుకు మించి వక్ఫ్ బోర్డుకు అధికారాలిచ్చారని బిజెపి ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. వక్ఫ్ బోర్డు అనేది ఒక క్రూరమైన హాస్యం. నవ్వాలో.. ఏడవాలో.. బాధపడాలో తెలియని పరిస్థితిగా ఉందని అన్నారు. ఔరంగజేబు విధానాలు ఇప్పటికీ ప్రజలను పీడిస్తున్నాయని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. '300 ఏళ్ల క్రితం ఔరంగజేబు నోటి మాటతో భూములు ఇచ్చి ఉండొచ్చు. కానీ, నేడు కుప్పలు కుప్పలుగా డాక్యుమెంట్స్‌తో ఆ భూములు మావి అని అంటున్నారు. ప్రజాస్వామ్యంలో సుప్రీంకోర్టు కీలకం.. ఎవరైనా సుప్రీంకోర్టు ఆదేశాలు పాటించాల్సిందే.. శీతాకాల సమావేశాల్లో వక్ఫ్‌బోర్డు బిల్లు పార్లమెంట్‌లో పాస్ అవుతుంది. వక్ఫ్ బోర్డు సవరణ చట్టం ముస్లిం సమాజానికి వ్యతిరేకం కాదు' అని ఎంపీ అన్నారు.

## ఖాపూాపూర్ అడవుల్లో పులి సంచారం కలకలం

**తొలి అక్షరం/నిర్మల్,నవంబర్ 15:** నిర్మల్ జిల్లా ఖానాపూర్ అడవుల్లో సంచారం స్థానికంగా కలకలం రేపుతోంది. ఫారెస్ట్ అధికారులు అడవిలో ఏర్పాటు చేసిన కెమెరాల్లో పులి సంచరిస్తున్న దృశ్యాలు రికార్డయ్యాయి. దీంతో ఖానాపూర్ సరిహద్దు అటవీ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ అధికారులు హెచ్చరించారు. ఒంటరిగా ఎవరూ అడవిలోకి వెళ్లొద్దని, సాయంత్రం త్వరగా ఇండ్లకు చేరుకోవాలని చూసుకోవాలని సూచించారు. అటవీశాఖ అధికారుల హెచ్చరికతో స్థానిక ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. పెద్ద పులి ఎప్పుడు ఎవరిపై దాడి చేస్తుందేమోనని భయపడుతున్నారు. అటవీ శాఖ అధికారులు స్పందించి పులిని బంధించాలని కోరుతున్నారు.

## సోయాబీన్‌కు రూ.7000 ఎంఎస్ ప్లస్ బోనస్ ఇస్తాం

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. దీంతో రాహుల్ ఎన్నికల్లో గెలిపిస్తే పలు హామీలు అమలు చేస్తామని వారికి చెప్పారు. వచ్చే డబ్బులతో తమ బిడ్డలను ఏం చదివిస్తామో.. ఏం తిండి పెడతామో అర్థం కావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో మహారాష్ట్ర రైతుల కోసం మహావికాస్ అఘాడీ కూటమి చారిత్రాత్మక అడుగులు వేస్తామని హామీ ఇచ్చారు. సోయాబీన్ కు క్వింటాలుకు రూ.7000 ఎంఎస్ ప్లస్ బోనస్ ఇస్తామని చెప్పారు. ఉల్లికి కూడా సరైన మద్దతు ధర నిర్ణయించేందుకు కమిటీ వేస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా పత్తికి కూడా మద్దతు ధర ఇచ్చి ఆ రైతులను సైతం ఆదుకుంటామని చెప్పారు. గత మూడు ఎన్నికలలో సోయాబీన్ కు రూ.6వేల రూపాయలు ఎంఎస్పీ ఇస్తామని బీజేపీ వాగ్దానం చేసిందని చెప్పారు. కానీ నేటికీ రైతులు తమ రక్తం, చెమటతో పండించిన సోయాబీన్ కు రూ.3వేల నుండి రూ.4వేల రూపాయలకు అమ్ముతున్నారని చెప్పారు.

## లగచర్ల ఘటనలో బీఆర్ఎస్ కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించారు. బీఆర్ఎస్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "సన్నాలు పండించిన ప్రతీ రైతుకు బోనస్ ఇస్తాం. రైతులు ఎవరు చింతించవద్దు..అందరికీ బోనస్ ఇస్తాం. ధాన్యం సేకరించిన వారం రోజుల్లోపే రూ.500 బోనస్ ఇస్తాం. సూచనలు చేయండి కానీ దుష్ప్రచారం చేయకండి. ప్రభుత్వ అధికారులను తరిమి కొడతామని అగ్ర నేతలు చెప్పారు. అధికారులపై దాడి చేస్తే ఖండిచకుండా ఆహ్వానిస్తారా. కలెక్టర్ గ్రూప్ వన్ అధికారిని చంపే ప్రయత్నం జరిగిందా లేదా. ప్రజాస్వామికంగా మేము ముందుకు వెళ్తున్నాం. భయభ్రాంతులకు గురి చేస్తాం, యంత్రాంగాన్ని భయపెడతాం అంటే కరెక్టేనా. ప్రభుత్వాన్ని అస్థిర పరిచే కుట్ర జరుగుతోంది. బీఆర్ఎస్ , బీజేపీ కలిసి కుట్ర చేస్తున్నాయి" అని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు విమర్శించారు.

## త్వరలోనే బిఆర్ఎస్ నుంచి మరిన్ని చేరికలు

(మొదటి పేజీ తరువాయి)

అయితే బీఆర్ఎస్‌లోని పలువురు కీలక నేతలు బీజేపీలోకి వెళ్తారని ఆయన పేర్కొన్నారు. ఇక శనివారం నుంచి తాను జిల్లాల పర్యటన చేస్తానని.. అందులోభాగంగా ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తానని చెప్పారు. అలాగే పార్టీల్లో ఉన్న ఇబ్బందులను సైతం సరి చేస్తానని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. మరోవైపు ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా కేబినెట్ విస్తరణతోపాటు పలు అంశాలపై పార్టీ పెద్దలతో ఆయన చర్చించినట్లు తెలుస్తుంది. అలాగే రాష్ట్రంలో ప్రస్తుతం కుల గణన జరుగుతుంది. అదే విధంగా మరికొద్ది రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. ఆయా అంశాలపై సైతం ఆయన పార్టీ సీనియర్లతో చర్చించినట్లు సమాచారం. ఇంకోవైపు గతేడాది చివరల్లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో తెలంగాణ ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రభుత్వం కొలువు తీరింది. దాంతో బీఆర్ఎస్ ప్రతిపక్షానికి పరిమితమైంది. ఇక సీఎం రేవంత్ రెడ్డి చేపట్టిన ఆపరేషన్ ఆకర్ష్‌లో పలువురు బీఆర్ఎస్ అగ్రనేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో బీఆర్ఎస్ పార్టీలో కేవలం కేసీఆర్ ఫ్యామిలీ మాత్రమే ఉన్నదన్నట్లుగా పరిస్థితి మారింది.ఇక ఈ ఏడాది మే, జూన్ మాసాల్లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలు దాదాపు అన్ని ఎంపీ స్థానాలను కైవసం చేసుకున్నాయి. అదే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు కనీసం డిపాజిట్ కూడా దక్కక పోవడం గమనార్హం. మరికొద్ది రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో సైతం అన్ని విజయావకాశాలను ఒడిసి పట్టుకోవాలని కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది. అందుకోసం రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్‌లోని అగ్రనేతలను సైతం పార్టీలోకి తీసుకు వచ్చేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ పక్కా ప్రణాళికలతో ముందుకు వెళ్తుంది. ఈ నేపథ్యంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌పై విధంగా వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తుంది.

## ఆదివాసీ మహిళ ముర్మును రాష్ట్రపతిని చేశాం

(మొదటి పేజీ తరువాయి)

బీహార్‌లోని జాముయ్‌లో ప్రధాని మోడీ ఆయనకు నివాళులర్పించి, ఆయన పేరిట పోస్టల్ స్టాంపును విడుదల చేశారు. 6000 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను కూడా ప్రారంభించారు. గిరిజన సమాజాన్ని నిర్లక్ష్యం చేయడానికి గత ప్రభుత్వాలే కారణమని ప్రధాని మోడీ అన్నారు. గత ప్రభుత్వాల వల్ల గిరిజన సమాజం నిర్లక్ష్యానికి గురైందన్నారు. గిరిజన సమాజం దేశాభివృద్ధి రేసులో వెనుకబడింది. దేశ స్వాతంత్ర్యానికి ఒక పార్టీ లేదా ఒక కుటుంబం సహకరించిందని చేసే ప్రచారం తప్పన్నారు. గిరిజన సమాజంలోని ఎందరో మహానాయకులు త్యాగాలు చేశారని ప్రధాని మోడీ అన్నారు. గిరిజన సమాజం చేసిన కృషికి చరిత్రలో సముచిత స్థానం దక్కలేదన్నారు. ఏళ్ల తరబడి గిరిజన సంఘం నిర్లక్ష్యానికి గురైంది. గిరిజన సమాజం, సహకారం, త్యాగాన్ని తుడిచిపెట్టే ప్రయత్నం జరిగిందన్నారు. అత్యంత వెనుకబడిన గిరిజనులపై ఎలాంటి శ్రద్ధ తీసుకోలేదన్నారు. వారి జీవితాల్లోని కష్టాలను తగ్గించడానికి, మా ప్రభుత్వం 24 వేల కోట్ల రూపాయలతో ప్రధానమంత్రి జన్మన్ యోజనను ప్రారంభించింది. దేశంలోని అత్యంత వెనుకబడిన గిరిజనుల ఆవాసాల అభివృద్ధికి ఈ పథకం భరోసా ఇస్తోందని అన్నారు. అత్యంత వెనుకబడిన గిరిజనులకు మన ప్రభుత్వం వేల సంఖ్యలో శాశ్వత గృహాలను ఇచ్చిందని ప్రధాని అన్నారు. రాముడిని యువరాజును చేసింది గిరిజన సమాజమేనని ప్రధాని మోడీ అన్నారు. భారతదేశ సంస్కృతిని, స్వాతంత్ర్య పరిరక్షణ కోసం వందల ఏళ్లుగా పోరాటానికి నాయకత్వం వహించినది గిరిజన సమాజం. భారతదేశ సంస్కృతి, స్వాతంత్య పరిరక్షణ కోసం గిరిజన సమాజం వందల ఏళ్ల పాటు పోరాటాన్ని నడిపిందన్నారు. గిరిజన సమాజం ప్రకృతిని, ప్రాచీన వైద్య విధానాలను సజీవంగా ఉంచిందన్నారు. గత ప్రభుత్వాలు వెనకబడిన వర్గాల సంక్షేమం గురించి ఎప్పుడూ ఆలోచించలేదని.. వారి అభివృద్ధి కోసం కృషి చేయలేదని ప్రధాని విమర్శించారు. సమాజానికి దూరంగా నివసిస్తున్న ఆదివాసీలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. వారు పండించే దాదాపు 90 అటవీ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర ఇచ్చామన్నారు. ఆదివాసీ యువత క్రీడలలో ముఖ్యపాత్ర పోషిస్తున్నారని.. వారిని మరింత ప్రోత్సహించడానికి అనేక క్రీడా సౌకర్యాలను ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఆదీవాసీలకు చదువు, సంపద, వైద్య సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. వారి సంక్షేమానికి ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటుచేశామని.. బడ్జెట్‌ను రూ.25,000 కోట్ల నుంచి రూ.1.25 లక్షల కోట్లకు పెంచామని ప్రధాని వెల్లడించారు.

## బీఆర్ఎస్ కార్యకర్తలపై కక్షసాధింపు

(మొదటి పేజీ తరువాయి)

3 వేల ఎకరాలు రావాలని పేదల భూములు గంజుకుంటున్నారు. దీంతో స్థానిక రైతులు మర్లబడ్డారు. 9 నెలలుగా పోరాటం చేస్తున్నా ఎవరూ పట్టించుకోలేదు. అధికారుల ముందు నిరసన తెలిపితే దాడుల పేరిట అరెస్టులు చేసి జైల్లో వేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఇవాళ లగచర్లలో దుర్మార్గమైన పరిస్థితి నెలకొని ఉంది. కులగణనలో పాల్గొని వచ్చిన పంచాయతీ సెక్రటరీని కూడా అరెస్టు చేసి జైల్లో వేశారు. ఆ సంఘటనలో పాల్గొనలేదు.. అయినా తనను జైల్లో వేశారని ఆ యువకుడు చెబుతున్నాడు. ఇంకో యువకుడు వనపర్తిలో చదవుకుంటున్నాడు. ఈ ఘటన గురించి తెలుసుకుని మా ఇంటి వాళ్లు ఎలా ఉన్నారో అని వస్తే నన్ను కూడా తీసుకెళ్లారని చెప్పారు. 70 మందిని అరెస్టు చేసి రెండు డీసీఎంలలో తీసుకెళ్లారని చెప్పారని కేటీఆర్ తెలిపారు. దుద్యాల మండల పార్టీ అధ్యక్షుడు శేఖర్ అనుచరులు కూడా ఈ దాడుల్లో పాల్గొన్నారు. వారి భూములు కూడా ఈ ఫార్మా విలేజ్‌లో పోతున్నాయి. రమేశ్, నర్సింహులు, రాములు అనే కాంగ్రెస్ కార్యకర్తలు కూడా దాడులు చేశారు. 70 మందిని తీసుకెళ్తే.. తిరుపతి రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ కార్యకర్తలను వదిలేశారట. బీఆర్ఎస్ వాళ్లు 21 మందిని రిమాండ్‌కు పంపి.. మిగతా వారిని ఇంటికి పంపించచారట. కేవలం బీఆర్ఎస్ వాళ్లనే మాత్రమే జైల్లో పెట్టాలని అనుముల తిరుపతి రెడ్డి ఆదేశాలు ఇచ్చారట. ఎలాంటి పదవి లేని తిరుపతి రెడ్డికి అధికారులు, పోలీసులు మోకరిల్లుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు.

## రూ.2 లక్షలకు పైబడిన వాళ్ళకు రుణమాఫీ

**● రుణమాఫీపై త్వరలోనే ప్రకటన చేస్తాం ⏭ మంత్రి తుమ్మల వెల్లడి**



**తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 15:** రూ.2లక్షలకు పైబడిన వాళ్ళ రుణమాఫీ పై త్వరలోనే ప్రకటన చేస్తామని వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు గుడ్ న్యూస్ చెప్పారు. రైతు భరోసా సబ్ కమిటీ నివేదిక రాగానే రైతులకు అందజేస్తామన్నారు. ఈ ఏడాది వరి సాగులో తెలంగాణ టాప్ స్థానంలో నిలిచిందన్నారు. ఒక కోటిన్నర లక్షల ఎకరాల దిగుబడితో పంజాబ్ రాష్ట్రాన్ని వెనక్కి నెట్టామన్నారు. గతంలో 41లక్షల ఎకరాలల్లో ఉన్న దొడ్డు ధాన్యం ఈ ఏడాది 21లక్షలకు పడిపోయిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సన్న ధాన్యం దిగుబడి పెరిగిందని, దేశ వ్యాప్తంగా సన్న ధాన్యానికి డిమాండ్ పెరిగిందన్నారు. 25 జిల్లాల్లో ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్నాయని తెలిపారు. గతంలో ఈ రోజు నాటికి 17 జిల్లాల్లో మాత్రమే జరిగాయన్నారు. 9.7 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్ళు ఇప్పటికీ రాష్ట్ర వ్యాప్తంగా చేశారన్నారు. 6 వందల 25 కోట్లు ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు డబ్బులు అందించామన్నారు. బీజేపీ %-% బీఆర్ఎస్ పార్టీ నాయకులు రైతుల మనోధైర్యం దెబ్బతినే విధంగా వ్యాఖ్యలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. గతంతో పోల్చితే ఉత్పత్తి, కొనుగోళ్లు పెరిగాయన్నారు. అధికారం పోయినంత మాత్రాన ఇంతగనం ఆందోళన అవసరం లేదన్నారు. వాళ్ళ పార్టీలో ఆధిపత్యపోరు కోసం రైతులను ఇబ్బంది పెట్టకండి అని సూచించారు. రైతుల పై ఒత్తిడి లేదు.. ఓపెన్ మార్కెట్ లో అవకాశం ఉన్నా అమ్ముకోవచ్చన్నారు. కొనుగోలు కేంద్రానికి వచ్చే ప్రతీ గింజా మేము కొంటామన్నారు. కేంద్రం గైడ్లెన్స్ లో మార్పులు చేయాలని కోరుతున్నామని తెలిపారు.

## కల్వకుర్తి నియోజకవర్గంలో మావోయిస్టుల లేఖలు

**● భూ దాహాన్ని ఖండిస్తూ లేఖలు విడుదల**

**తొలి అక్షరం/మహబూబ్‌నగర్, నవంబర్ 15:** సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లాలో మావోయిస్టుల లేఖలు కలకలం సృష్టించాయి. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని కొడంగల్, కల్వకుర్తి నియోజకవర్గంలో చేస్తున్న భూదాహానికి వ్యతిరేకంగా మావోయిస్టులు తీవ్రంగా ఖండిస్తూ లేఖలు విడుదల చేయడం సంచలనం సృష్టిస్తోంది. సీఎం సొంత గ్రామమైన కొండారెడ్డిపల్లితో పాటు కల్వకుర్తి నియోజకవర్గంలోని వెల్దండ, మాడుగుల, ఆమనగల్ మండలాల్లో ఈ లేఖలు ప్రకంపనలు సృష్టించాయి. అలాగే సీఎం సొంత నియోజకవర్గమైన కొడంగల్‌ని లగచర్లలో ఏర్పాటు చేస్తున్న ఫార్మాసిటీకి వ్యతిరేకంగా పోరాడుతున్న గిరిజనులకు తమ మద్దతును తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలోనే పెట్టుబడి వర్గాలకు కొమ్ముకాస్తూ కార్పొరేట్ల ప్రయోజనాల కోసం పనిచేస్తుందని, పేద ప్రజల హక్కులను కాలరాస్తుందని మండిపడ్డారు. ఈ లేఖలు ప్రధానంగా సీఎం ఆయన సోదరుల ఉద్దేశించి ఉండడంతో పోలీసులు యంత్రాంగం దృష్టి సారించింది. ఈ లేఖలు ఎవరు పంపిణీ చేశారు? ఎలా గ్రామాల్లోకి చేరాయి? అనేదానిపై ఆరా తీస్తున్నారు. మరోవైపు కల్వకుర్తి ప్రాంతంలో బిగ్ బ్రదర్స్ దాదాపు 900 ఎకరాలను అక్రమంగా రైతుల నుంచి తీసుకునేందుకు గత కొన్ని రోజుల నుంచి ప్రయత్నిస్తోంది. ఈ భూములన్నీ బడా భూస్వాములకు చెందినవి. అయితే గతంలో కాంగ్రెస్ ప్రభుత్వమే రైతులకు ఓఆర్సీలు ఇచ్చి హక్కు కల్పించింది. మళ్లీ అదే కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ సారధ్యంలో ఈ భూములను లాక్కునే ప్రయత్నం చేస్తుందని మావోయిస్టులు ఆరోపిస్తున్నారు. మొత్తంగా వరుసగా మావోస్టులు బహిరంగా లేఖలు విడుదల చేయడం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

## ధాన్యం కొనుగోళ్లలో పారదర్శకత

(మొదటి పేజీ తరువాయి)

శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కలెక్టర్‌ను కొట్టినా అరెస్టులు వద్దంటున్న కిషన్ రెడ్డి కేంద్ర మంత్రి పదవికి అర్హుడా అని ప్రశ్నించారు. బాధితులు నిరసన తెలపడంలో తప్పులేదని.. కానీ అధికారులపై దాడి చేయడం తప్పన్నారు. కలెక్టర్‌ను కొట్టే ధైర్యం వీరికి ఎక్కడి నుంచి వచ్చిందని అడిగారు. పైనున్న నాయకుల ప్రోత్సాహం వల్లనే కదా అని ప్రశ్నించారు. కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి పొన్నం సందర్శించి, సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన ఎలాంటి ఇబ్బందులు ఉన్న రైతులు అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. సన్న వడ్లు పండించిన రైతులకు గిట్టుబాటు ధరతో పాటు 500 బోనస్ ఇవ్వడం జరుగుతుందని.. కానీ ప్రతిపక్ష పార్టీల నాయకులు రాద్ధతం చేయకుండా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. జిల్లా కో సీనియర్ అధికారి నియమించి ధాన్యం కొనుగోలను పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. కాళేశ్వరం లేకున్నా కాళేశ్వరం ద్వారా పంటలు పండాయి అంటున్నారు బీఆర్ఎస్ నాయకులు.. కానీ రాష్ట్రంలో అత్యధికంగా పంటలు పండాయని తెలిపారు. రైస్ మిల్లర్ల విషయంలో ఎక్కడ ఇబ్బంది లేదన్నారు. 20 మంది డిఫల్టర్‌లు ప్రభుత్వ బకాయిలు చెల్లించి కొనుగోలులో పాల్గొనాలని తెలిపారు. 101 మంది రైస్ మిల్లర్లు ఉన్నారని.. వారు బ్యాంక్ గ్యారంటీ ఇచ్చారని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 35 శాతం కుటుంబ సర్వే పూర్తయిందని తెలిపారు. కోటి 16 లక్షల ఇండ్లను 87 వేల మంది ఎన్యుమరేటర్లతో సర్వే చేయిస్తున్నామన్నారు. ఎన్యుమరేటర్లు తమ ఐడీ కార్డుతో పరిచయం చేసుకోవాలని.. దురుసుగా ప్రవర్తిస్తే చర్యలు ఉంటాయని తెలిపారు. మేడ్చల్ వద్ద రోడ్డుపై సర్వే పెపర్లపై సమాచారం లేదని.. అలాంటిది జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సర్వేపై ప్రభుత్వాన్ని అప్రదిష్టపాలు చేయడానికి సోషల్ మీడియా వేదికగా విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండూ ఒక్కటే

(మొదటి పేజీ తరువాయి)

ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఆలయాలపై దాడులు జరుగుతుంటే.. ప్రభుత్వం, పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పోలీస్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చర్చల ద్వారా పరిష్కరించాల్సిన వ్యవహారం.. కలెక్టర్ పై దాడి వరకు వెళ్లింది. సిఎం సొంత నియోజకవర్గంలో దాడి జరగడం, రైతుల అరెస్టులు.. అసలు ఏం జరుగుతుందని సర్కార్‌ను నిలదీశారు. రైతులకు బోనస్ ఇస్తామని..బోగస్ చేశారని మండిపడ్డారు. ఇచ్చిన హామీ మేరకు బోనస్ ఇచ్చే సత్తా ఈ సర్కార్ కు లేదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఏ హామీని నెరవేర్చడం లేదుని విమర్శించారు. తెలంగాణలో అభివృద్ధి కుంటుపడిందని.. రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చే పరిస్థితి లేదన్నారు. మూసీ ప్రక్షాళనకు బిజెపి వ్యతిరేకం కాదని.. పేదల ఇండ్లు కూలగొట్టకుండానే ప్రక్షాళన చేయొచ్చని చెప్పారు. తెలంగాణ సమాజాన్ని అవమానించేలా రేవంత్‌రెడ్డి మాటలున్నాయని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చురకలు అంటించారు. పేద ప్రజలకు అన్యాయం చేయొద్దని అంటే బుల్డోజర్‌లతో తొక్కిస్తా అంటావా.. తొక్కించు మేము కూడా చూస్తామని సవాల్ విసిరారు. 'సిస్టం మీకు మాత్రమే ఉందా.. మాకు లేదా.. చట్టం లేదా' అని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నామని ఏది పడితే అది మాట్లాడితే ఎలా అని ప్రశ్నించారు. రేవంత్ ఇలా మాట్లాడితే పేదల కోసం తాము చావడానికి కూడా సిద్ధమని అన్నారు. ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి సవాల్‌ను తాము స్వీకరిస్తున్నామన్నారు. వారి కోసం తమ పదవులు త్యాగం చేసేందుకు తాము రెడీగా ఉన్నామని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. 'మా ఎమ్మెల్యే , ఎంపీ పదవులు వదులుకునేందుకు రెడీ. శనివారం రాత్రి బీజేపీ అధ్వర్యంలో మూసీ బాధితుల ఇంట్లోనే ఉంటాం, అక్కడే పడుకుంటాం. మా పార్టీ ఎంపీలు , ఎమ్మెల్యేలు మూసీ , హైడ్రా బాధితుల ఇళ్లలో ఉండాలని నిర్ణయించాం. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తే మేము మూడు నెలలు అక్కడే ఉండేందుకు సిద్ధం. వచ్చే రోజులన్నీ బీజేపీవే. రాబోయే రోజుల్లో మీమే అధికారంలోకి రాబోతున్నం.రేవంత్ రెడ్డి తెలంగాణలో ఏం చేశారో చెప్పి మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలి. నువ్వు సీఎం అయ్యాక చేసింది ఏంటంటే రెచ్చగొట్టే ప్రసంగాలు , విద్వేష పూరిత వ్యాఖ్యలు తప్ప ఏం ఉంది. మాజీ సీఎం కేసీఆర్ తిట్టినా తిట్ల పురాణాన్ని రేవంత్ రెడ్డి , కేటీఆర్‌లకు అందించినట్లు ఉంది. కేసీఆర్ , రేవంత్ రెడ్డిలు నిరుద్యోగులకు ఏం చేశారు. ధాన్యం కొనుగోళ్లలో ఫెయిల్ అయ్యారు. ఏ మొహం పెట్టుకుని మహారాష్ట్ర రైతులకు హామీ ఇస్తున్నారు. కౌలు రైతులు , రైతు కూలీల హామీలు ఏమయ్యాయి. 11నెలల్లో ఎంతమందికి రుణామాఫీ చేశారు. పోలీసులు గతంలో ఫామ్‌హౌస్‌ల కోసం పని చేశారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి కోసం పనిచేస్తున్నారు. హైదరాబాద్‌లో దేవాలయాలపై దాడులు జరుగుతుంటే ఏం చేస్తున్నారు. మజ్లిస్ ఆదేశాలకు తలొగ్గి రాహుల్ గాంధీ ద్వారా అసదుద్దీన్ ఓవైసీ హైదరాబాద్ నగర కమిషనర్‌ను ట్రాన్స్‌ఫర్ చేశారు. ఇక్కడ ఇవన్నీ చాలవన్నట్లు మహారాష్ట్ర ప్రచారానికి రేవంత్ వెళ్తున్నారు. కేసీఆర్ పుణ్యమా అని రూ. 8లక్షల కోట్లు అప్పు ఏర్పడింది. కేసీఆర్ , రేవంత్ రెడ్డి వైఖరీ ఓటు బ్యాంకు రాజకీయం చుట్టూ తిరుగుతుంది' అని కిషన్ రెడ్డి విమర్శించారు.

# సిపిఐ పార్టీ శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

- కామ్రేడ్ బి విజయ సారథి, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) నవంబర్ 15:** భారత కమ్యూనిస్టు పార్టీ తొర్రూర్ మండల సమితి సమావేశం శుక్రవారం ఉదయం 11 గంటలకు కామ్రేడ్ బూరుగు యాదగిరి అధ్యక్షతన సమావేశం స్థానిక లైన్స్ భవన్లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ విజయ సారథి సిపిఐ పార్టీ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు కామ్రేడ్ తమ్మెర విశ్వేశ్వరరావు ఏఐటీయూసీ మైబాద్ జిల్లా గౌరవ అధ్యక్షులు.కామ్రేడ్ ఓమా బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కామ్రేడ్ విజయ సారథి మాట్లాడుతూ, భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి వచ్చే డిసెంబర్ 26 తారీకు వరకు 99 సంవత్సరాలు నిండి 100 సంవత్సరంలోకి అడుగుపెడుతున్న ఏకైక జాతీయ పార్టీ సిపిఐ పార్టీ అన్నారు. ఈ పార్టీ శతజయంతి ఉత్సవాలను దేశవ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటున్న సందర్భంలో, ఈ జిల్లాలో కూడా పార్టీ విజయాలు ప్రజలకు తెలియజేస్తూ, అదేవిధంగా పార్టీ కోసం జీవితాలను త్యాగం చేసిన అమరవీరులను స్మరిస్తూ, వారి వారి స్తూపాల వద్ద నివాళులు అర్పించడం, అలాగే పార్టీ చరిత్రను నేటి యువతరానికి తెలియజేయడం కోసం, ఒక చిన్న బుక్ లెటర్ ను ప్రచురించి, ఈనాటి యువతరానికి అందించాలని కోరారు. అలాగే పార్టీ శతజయంతి ఉత్సవాల సందర్భంగా నిధి వసూలు చేయాలని,2025 సంవత్సరం సభ్యత్వాన్ని కూడా డిసెంబర్ 26 వరకు పూర్తి చేయాలని ,శతజయంతి ఉత్సవాల సందర్భంగా 25% సభ్యత్వాన్ని పెంపు చేయాలని కోరారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చే చేయాలని, ముఖ్యంగా రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోవాలని, ప్రతి పంటకు యి చ్చే రైతుబంధును వెంటనే విడుదల చేయాలని ,రెండు లక్షల రూపాయలకు వరకు ఉన్న అప్పులను వెంటనే మాఫీ చేయాలని కోరారు. ఎన్నికల ముందు ఏ వాగ్దానాలు ఇవ్వటం జరిగిందో ఆ వాగ్దానాలను సంపూర్ణంగా అమలు పరచాలని, అదేవిధంగా నూతన పరిశ్రమల స్థాపన చేస్తున్నప్పుడు, స్థానిక ప్రజలకు అవగాహన కల్పించి ,ఎటువంటి విభేదాలు రాకుండా, రాష్ట్ర అభివృద్ధి చేయడంలో ప్రతిపక్ష పార్టీల ఉద్దేశాలను కూడా తెలుసుకోవడం కోసం, రాష్ట్రవ్యాప్త సమావేశాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మూసి ప్రక్షాళన పేదలకు నష్టం కలగకుండా, వారి కుటుంబాలకు మంచి వసతులు గల ఇళ్లను నిర్మించి, అవసరమైతే నష్టపరహారాన్ని కూడా ఇవ్వడం కోసం ప్రభుత్వం ప్రయత్నించాలని కోరారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి కామ్రేడ్ బంధు మహేందర్, సహాయ కార్యదర్శి పేరు బోయిన కిరణ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఘనపురం లక్ష్మణ్, ఏఐటీయూసీ నాయకులు, అదేవిధంగా వివిధ గ్రామాల పార్టీ గ్రామ కార్యదర్శులు, మండల సమితి సభ్యులు, ప్రజా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# అయ్యప్ప పడిపూజలో స్వాతి - రాము గౌడ్ దంపతులు

- ఘనంగా అయ్యప్ప స్వామి పడి పూజ
- ఆధ్యాత్మికత ఎంతో శక్తి వంతమైనది





**తొలి అక్షరం/దంతాలపల్లి నవంబర్ 15:** ఆధ్యాత్మికత ఎంతో శక్తి వంతమైనది, ఇది వ్యక్తుల మానసిక, శారీరక, సామాజిక శ్రేయస్సుకు ఎంతో గాను దోహదపడుతుందని కారుపోతుల రాము గౌడ్ అన్నారు.వారి కుమారుడు కారుపోతుల సాయి మనిదీప్ రెండవ సారి అయ్యప్ప మాల ధరించిన సందర్భంగా శుక్రవారం వారి నివాసంలో నారాయణ గురుస్వామి ఆధ్వర్యంలో చేపట్టిన మహా పడి పూజ కార్యక్రమంలో కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.అయ్యప్ప స్వాములకు మహా అన్నదాన దాతతో పాటు,పడి పూజను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మికతతో శారీరక, మానసిక శ్రేయస్సు సిద్ధిస్తుంది అని అన్నారు. ప్రతి ఒక్కరూ దైవ భక్తిని పెంపుందించుకోవాలని కోరారు. ఆధ్యాత్మిక జీవితం గడపడం ద్వారా అపారమైన ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని, ధ్యానం, ప్రార్థన, యోగా, శ్రద్ధ, భక్తి మొదలైన పద్ధతులు ఆధ్యాత్మిక జీవితాన్ని గడపడానికి మార్గాలని,వీటిలో ఏ మార్గాన్ని ఎంచుకొని నడిచిన, అది వారి వికాసానికి, వారి శ్రేయస్సుకు ఉపయోగపడుతుందని అన్నారు. అయప్ప నామస్మరణతో భక్తులు పూజలో పాల్గొన్నారు. స్వామియే.. శరణం అయప్ప అని హోరెత్తించారు.అయ్యప్ప భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గురు స్వాములు,అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పిసిసి సభ్యులు సొంటి రెడ్డి

**తొలిఅక్షరం/నెక్కొండ, నవంబర్ 15:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పరిధిలోని రెడ్లవాడ గ్రామంలో రైతు సహకార సంఘం పి ఎ సి ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, రెడ్లవాడ పిఎసిఎస్ చైర్మన్ జలగం సంపత్ రావు, ఈ కార్యక్రమంలో రంజిత్ రెడ్డి మాట్లాడుతూ రైతులు తీసుకొచ్చే ధాన్యం నాణ్యత ప్రమాణాలను పాటించి రైతులు మంచి ధరను పొందాలని సూచించారు.మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఏ జి పి అడ్వకేట్ బండి శివకుమార్, రెడ్లవాడ సొసైటీ వైస్ చైర్మన్ రోజనాల సంపత్, మండల పార్టీ నాయకుల ఈదునూరి సాయికృష్ణ,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,దుడిమెట్ల కొమురయ్య,నెక్కొండ మాజీ వార్డు సభ్యులు పోలిశెట్టి భాను, దుదిమెట్ల రాజ్ కుమార్, మాజీ ఎంపీటీసీ సభ్యులు రవి, వీరభద్రయ్య,రాజశేఖర్, రైతుల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# టీఎస్ యుటిఎఫ్ మండల కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

- అధ్యక్షులుగా కార్యదర్శులుగా రంజిత్ కుమార్ జనార్ధన్





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) నవంబర్ 15:** నెల్లికుదురు మండలంలో నీ టీఎస్ యుటిఎఫ్ మండల కార్యవర్గ ఎన్నికైనట్లు అధ్యక్షులు మురళీకృష్ణ తెలిపారు శుక్రవారం నెల్లికుదురు మండల కేంద్రంలోని టీఎస్ యుటిఎఫ్ మండల కార్యవర్గన్ని జిల్లా అధ్యక్షులు ఏ మురళీకృష్ణ ఆధ్వర్యంలో మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం మురళీకృష్ణ మాట్లాడుతూ.. మండలంలోని మునిగలవీడు హై స్కూల్లో విధులు నివారిస్తున్న ఉపాధ్యాయులు రంజిత్ కుమార్ ని మండల అధ్యక్షులుగా. మదనకుర్తి యుపిఎస్ పాఠశాల లో విధులు నివారిస్తున్న జనార్దన్ ని ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నరేంద్ర కుమార్, సునీత, కోశాధికారిగా భాస్కర్, కార్యదర్శులు యాకూబ్, లక్ష్మయ్య, యుగంధర్, సాయి ప్రసన్న, ఆడిటర్ కమిటీ కన్వీనర్ గా ఏ రాజయ్య, ఆడిటర్ రవీందర్, ఆడిటర్ సభ్యులుగా అనూషలను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు.

# అయ్యప్పలకు అన్న ప్రసాద వితరణ చేస్తున్న పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి

- భగవంతుని ఆశీస్సులు అందరికి ఉండాలి
- ఆన్నదానం ప్రశంసనీయం: పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) నవంబర్15:** తొర్రూర్ పట్టణంలో హరి హర క్షేత్రం లో కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా హరిహర క్షేత్రం అయ్యప్ప స్వామి దేవాలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతములు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి పాల్గొని స్వామి వారినీ దర్శించుకుని,ప్రత్యేక పూజలు చేసి ,భక్తి శ్రద్ధలతో మొక్కులు చెల్లించుకొని అనంతరం మహా అన్నదానాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ..నియోజకవర్గ ప్రజలందరికీ కార్తీక క పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపి మాట్లాడుతూ ,స్వామి వారిని దర్శించుకోవడం సంతోషకరంగా ఉందని, భగవంతుని ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు ఆయు ఆరోగ్యాలతో,సుఖసంతోషాలతో, సిరి సంపదలతో ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు,దైవ అనుగ్రహంతో కార్తీకమాసం అందరి జీవితాలలో వెలుగులను నింపాలని ప్రార్థించినట్లు తెలిపారు,ఆలయ అభివృద్ధికి,సహ సహకారాలు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు దారం ప్రసాద్ మాట్లాడుతూ జిల్లా లో మొట్ట మొదటగా పదునేట్టాంబాడి తో కూడిన ఆలయం ని భక్తుల దాతల సహకారం తో నిర్మాణం చేశామని, అంతేకాకుండా ప్రత్యేకంగా ఆదిదేవత, ప్రత్యర్థి దేవతా సమేత నవగ్రహ ఆలయం ను తెలంగాణా లో రెండవది నిర్మించామని, తెలిపారు. సామూహిక సత్యనారాయణ వ్రతం ని వోలెటి గీతచారి నిర్వహించారు.ఎమ్మెల్యే వెంట ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం అన్నదాత చీదర వీరన్న మున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి రాంచంద్రయ్య, అయ్యప్ప భక్తులు వార్డు కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు,ఆలయ అర్చకులు, రంజిత్ పొట్టి స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కల తప్పిన కాకతీయ కళాఖండం



**తొలిఅక్షరం/ నెక్కొండ, నవంబర్ 15:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చిన్న కొర్పోల్ గ్రామంలో స్వయంభు శివుని యొక్క లింగకారణము, నంది 15వ,శతాబ్దం నాటి కాకతీయుల ఏక స్పటికాశిల కట్టడం పూజలకు నోచుకోనటువంటి పరిస్థితి కళావిహీనంగా ఉంది. కాకతీయ కళా వైభవం ప్రభుత్వాలు మారిన సర్పంచులు మారిన గ్రామంలో ఉన్న ఏక స్పటిక శిలా నంది విగ్రహ శివలింగం మానవ రహితంగా కాకతీయ కళ వైభవం వెలసిల్లింది. కానీ పూజలకు పునస్కారాలకు నోచుకోలేని పరిస్థితి నెలకొంది. 15వ శతాబ్దం నాటి కళా కట్టడం ప్రభుత్వాలు మారిన కనీసం నీడకు కూడా నోచుకోలేనటువంటి పరిస్థితిలో ఉంది. గ్రామంలో ఉన్న పేద ప్రజలే రేకుల షెడ్డు లాంటిది మరియు తీగలతో ఫినిషింగ్ నిర్మించడం జరిగింది. స్వయంగా వెలిసిన శివలింగానికి ఆదరణ పూజలు పునస్కారాలు కరువయ్యాయి, చుట్టూ చిన్న పలహరి గోడ లాంటిది ఏర్పాటు చేసి గ్రామంలో అభివృద్ధి చేసేటువంటి పనులలో శివాలయం ఒకటిగా గుర్తించడం జరిగింది. కానీ ముందుకు వచ్చే దాతలు ఎవరూ లేక కళతప్పింది, గత 10 సంవత్సరాలుగా ప్రభుత్వాలు చేసిన అపరాగాలే విచ్చిన్నం చేశాయి,కావున ప్రస్తుతం ఉన్నటువంటి ప్రభుత్వాలైన స్పందించి ముందుకు రావాలని గ్రామస్తులు అందరూ తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆలయ నిర్మాణ వసతులు సరైన క్రమ పద్ధతిలో లేకపోవడం వల్ల భక్తులు పక్క విలేజ్ లో ఉన్న మానవ సహితంగా ఉన్న శివాలయానికి వెళ్లడం జరుగుతుంది..కానీ చిన్న కోర్పుల్లో ఉన్న శివాలయాన్ని అభివృద్ధిపరిచే విధంగా ప్రజలు, దాతలు, ప్రభుత్వం ముందుకు వచ్చినట్లయితే కాకతీయ కళావైభవం విరజిల్లుతుందని ప్రజలు కోరుకుంటున్నారు. ఈ కళాఖండాన్ని అభివృద్ధి పరచడానికి గ్రామస్తులు శివసత్తులు (పార్వతమ్మలు) ముందుకు రావడం జరుగుతుంది, కానీ ప్రభుత్వం సహకరించినట్లైతే అభివృద్ధి త్వరగా కొనసాగించేలా చూడడం జరుగుతుదని ప్రజలు ఆలోచిస్తున్నారు.



# నాయి బ్రాహ్మణ సేవా సంఘం కమ్యూనిటీ హాలుకు భూమి పూజ





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) నవంబర్ 15:** తొర్రూర్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం కమ్యూనిటీ హాల్ శుక్రవారం భూమి పూజ చేశారు ఈ భూమి పూజ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివిజన్ అధ్యక్షులు గడల మల్లయ్య మరియు మండల అధ్యక్షులు ఎనగందుల శ్రీనివాస్ మరియు పట్టణ అధ్యక్షులు లింగాల శంకర్ కుమ్మరి కుంట్ల కృష్ణమూర్తి కుమ్మరి కుంట్ల అశోక్ వీరితోపాటు నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# అనూష మిస్సింగ్ పోలీసులకు ఫిర్యాదు..



**తొలిఅక్షరం/నెల్లికుదురు,నవంబర్ 15:** మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం భగ్న తండాకు చెందిన భూక్యా అనూష (20) అదృశ్యమైనట్లు తండ్రి అజ్మీరా వెంకన్న పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఎస్సై చిర్ర రమేష్ బాబు వెల్లడించారు. భూక్యా అనూష శుక్రవారం ఇంటిలో గొడవ పడి ఉదయము అందజ 6 గంటల సమయములో ఎవరికి చెప్పకుండ ఇంటిలోనుండి వెళ్లిపోనట్లు ఇది గమనించిన కుటుంబ సభ్యులు చుట్టు ప్రక్కల తెలిసిన బంధువుల దగ్గర వెతికిన ఎక్కడ ఆచూకీ లభించకపోయె సరికి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేష్ బాబు వెల్లడించారు.

# ఆలయాల్లో కార్తీక శోభ



**తొలి అక్షరం/పెద్దవంగర అక్టోబర్ 15:** మండలం లోని కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని పెద్దవంగర వడ్డేకొత్తపెల్లి బొమ్మకల్లు చిట్యాల గంటలకుంట్ల పోచంపెల్లి తో ఆయా గ్రామాలలో ఆలయాలలో మహిళలు ఉదయం నుంచి రాత్రి వరకు భక్తిశ్రద్ధలతో దీపారాధన చేశారు. మండల కేంద్రంలోని శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి, ఆంజనేయస్వామి, దుర్గామాత ఆలయాలలో మహిళలు దీపాలు వెలిగించారు. అర్చకుడు పెద్దన్న శర్మ నటరాజ్ శర్మ మాట్లాడుతూ మనలోని అహంకారాన్ని చెడు తొలగిపోవాలని భగవంతుని వేడుకోవాలని సూచించారు. కార్తీక మాసంలో వెలిగించి దీపాలకు ప్రత్యేకత ఉంటుందని అంత శుభం కలుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మహిళలు బెడద మంజుల, కందుల సుమాంజలి, కందుల సునీత, లకావత్ శ్రీలత, కవిత గుల్లపెల్లి విజయ. కుమ్మరి అనూష. మాదవి. బొల్లు శోభ. లక్ష్మి. స్వరూప. రమ. మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# పిండిప్రోలు వీర కాశీపట్నం శివాలయంలో ఘనంగా కార్తిక పౌర్ణమి మహొత్సవాలు

- తండోపతండాలుగా కదిలి వచ్చిన భక్తజనం
- పులకించిన వీర కాశీపట్నం శివాలయం



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం నవంబర్ 15:** ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామ సమీపంలో వీర కాశీపట్నం లో వెలచి ఉన్న అన్నపూర్ణ సమేత ద్వాదశ జ్యోతిర్లింగ కాశీ విశ్వనాథ స్వామి ఆలయంలో శుక్రవారం ఉదయం తెల్లవారుజామున మూడున్నర గంటల నుండి విశేష అభిషేకాలు రుద్రహొమం రుద్రాభిషేకం వంటి పలు కార్యక్రమాలను కార్తీక పౌర్ణమి సందర్భంగా నిర్వహించడం జరిగింది తెల్లవారుజామునే పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకోవడం జరిగింది మడికంటి వీరభద్రం స్వామి వారి పర్యవేక్షణలో ఉదయం 3 గంటలకు స్వామి వారి ప్రత్యేక పూజలు మూడున్నర గంటలకు రుద్రహొమం నాలుగు గంటలకు రుద్రాభిషేకం వంటి పూజలు నిర్వహించి స్వామివారికి ధూప దీప నైవేద్యాలు సమర్పించి భక్తుల దర్శనార్థమై గుడిని శోభాయమానంగా స్వామివారి దర్శించుకొని భక్తులు స్వామి వారి కృపకు పాత్రులవుతున్నారు కార్తీకమాసం పౌర్ణమి సందర్భంగా





భక్తులు దేవాలయ దర్శనం చేసుకొని దేవాలయంలో కార్తీక దీపాలు వెలిగించి కార్తీకమాసంలో మహిళలు ప్రత్యేకంగా నిర్వహించే దీపారాధన మహొత్సవ కార్యక్రమాన్ని తెల్లవారుజామునే నిర్వహించడం జరిగింది కథ కొన్ని సంవత్సరాలుగా ఇక్కడ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించి ప్రతిరోజు విశేషమైన పూజలతో భక్తులకు ఎంతో నమ్మకమైన బసవేశ్వర స్వామిగా నిత్య పూజలు అందుకుంటున్న శ్రీ శ్రీ అన్నపూర్ణ సమేత ద్వాదశ జ్యోతిర్లింగ బసవేశ్వర స్వామి వారి దేవాలయంగా తిరుమలాయపాలెం మండలంలో ప్రత్యేకతలు ఏర్పరచుకున్న ఈ దేవాలయం వ్యవస్థాపకులు కాశీపట్నం పీఠాధిపతి దేవాలయం ధర్మకర్తలు చైర్మన్ మడికంటి వీరభద్ర స్వామి సుగుణమ్మ



గురుమాత దంపతులు వీరి కుమారుడు మడికంటి శంకర్ స్వామి నాగమణి ధర్మపత్ని తో ప్రతిష్టాత్మకంగా గుడిని వారే స్వయంగా నిర్మించి వారే ఇక్కడ ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ గుడిని దినదిన అభివృద్ధి చేస్తూ ఉన్నారు. ప్రతి సంవత్సరం ఇక్కడ పండుగ పర్వదినాలలో ఎన్నో విశేషమైన పూజలు మాస పూజలు ఏకాదశి పూజలు రుద్ర హొమాలు ప్రతిరోజూ అభిషేకాలు కార్తీకమాసంలో ఇంకో ప్రత్యేక అభిషేకాలు రుద్రహొమాలు లాంటివి చేయడం జరుగుతుంది. ఈరోజు ఉదయం తెల్లవారుజాము నుంచి భక్తులు పెద్ద సంఖ్యల పాల్గొని స్వామి వారిని దర్శించుకునేటందుకు తండోపతండాలుగా తరలివస్తున్నారు ఈ కార్యక్రమంలో వీర కాశీపట్నం శివాలయం వ్యవస్థాపకులు కాశీపట్నం పీఠాధిపతి దేవాలయ ధర్మకర్తలు చైర్మన్ మడి కంటి వీరభద్ర స్వామి సుగుణమ్మ గురుమాత మడికంటి శంకర్ గురుస్వామి నాగమణి ధర్మపత్ని చామకూరి శ్రీకాంత్ ధర్మపత్ని అనూష మడికంటి భూషయ్య తిరుమలాయపాలెం సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు గంగుల లింగయ్య చందావత్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# కార్తీక పౌర్ణమి సందడి.. శివాలయాలకు పోటెత్తిన భక్తులు

- ఉసిరి చెట్టు కింద మహిళలు దీపారాధన



**తొలి అక్షరం/నర్సింహులపేట నవంబర్ 15:** మండల కేంద్రంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి ప్రసన్న ఆంజనేయస్వామి శివాలయంలో శుక్రవారం దేవేందర్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా అభిషేకాలు కుంకుమార్చనలు. నిర్వహించినట్లు ఆలయ అర్చకులు దేవేందర్ శర్మ.తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి సందడి నెలకొంది. కార్తీక పౌర్ణమి సందర్భంగా శివాలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. భక్తులు భారీగా తరలి వస్తున్నారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేస్తున్నారు. తెల్లవారుజామునే పుణ్య స్నానాలు ఆచరించిన భక్తులు ఆలయాల్లో బారులు దీరారు. శివనామస్మరణతో దేవాలయాలు మార్మోగుతున్నాయి. **కార్తీక పౌర్ణమి సందడి.. శివాలయాలకు పోటెత్తిన భక్తులు** ఉసిరిచెట్టుకు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ సన్నిధానంలో కార్తీక దీపాలు వెలిగించి మహిళా భక్తులు పూజలు చేశారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా మహిళలు దీపాలు వెలిగించి





దీపోత్సవం చేశారు. శివపార్వతులకు అభిషేకాలు చేశారు. పలు ఆలయాల్లో భక్తులకు నిర్వాహకులు అన్నదానం ఏర్పాటు చేశారు.భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. అభిషేకాలు, కుంకుమార్చన పూజలు జరిపి, ఉసిరి చెట్టుకు మహిళలు పూజలు చేసి కార్తీక దీపాలు వెలిగించారు. శివాలయంలో పూజలు చేసేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఆలయాలు కిక్కిరిసిపోయాయి. కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని భక్తులు అమ్మవారికి అభిషేకం, విశేష పూజలు



చేశారు. భక్తులకు వేదపండితులు తీర్థప్రసాదాలు అందించారు. శివనామస్మరణ చేస్తూ 365 ఒత్తులను భక్తులు వెలిగించారు. శివునికి దీపారాధన జరిపితే పుణ్యం లభిస్తుందని భక్తులు చెబుతున్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి జయపురం పెదనాగరం పడమడి గూడెం కొమ్ముల. తోపాటు చుట్టుపక్కల తండాలు గ్రామాల నుండి వేలాదిమంది భక్తులు శివాలయం లో దర్శనం చేసుకున్నారు ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ రెడ్డి. శ్రీనివాస్. సంతోష్. కనకంతో పాటు తదితరులు పాల్గొన్నారు

## అనారోగ్యంతో మృతి చెందిన మహిళకు నివాలర్పించిన మాజీ జడ్పీటీసీ

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) నవంబర్ 15:** తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని 6వ, వార్డు నివాసి మంగళపల్లి (మేకల) వెంకటమ్మ (50) గత ఐదు సంవత్సరాలుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకు మృతిచెందిన విషయాన్ని తెలుసుకొని ఇంటికి వెళ్లి పార్థివదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన తొర్రూర్ మండల మాజీ జడ్పీటీసీ, జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ టౌన్ పార్టీ ఉపాధ్యక్షుడు రాయిశెట్టి ఉపేందర్,బిఆర్ఎస్ నాయకులు మంగళపల్లి పల్ల వెంకన్న, టీచర్ యాకయ్య ,తోళ్ళ కృష్ణ, వెంకటకృష్ణ, మంగళపల్లి మురళి , మేకల యాకయ్య, బందు యాకయ్య, కన్నీ బాయ్, గూడెల్లి దయాకర్, చిలుక మల్లేష్, రాజు, మురళి పాల్గొని నివాళులర్పించారు.



## 17న డిఎంజేయు ఆవిర్భావ సభను విజయవంతం చేయండి..!!

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డు అశోక్..



**తొలిఅక్షరం/నెల్లికుదురు,నవంబర్ 15:** డిజిటల్ మీడియా జర్నలిస్టుల యూనియన్ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని డి ఎం జేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డు అశోక్ పిలుపు నిచ్చారు.ఆయన శుక్రవారం తొలి అక్షరం ప్రతినిధితో మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు పణంగా పెట్టి పోరాడిన సాదించుకొన్న తెలంగాణలో ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉన్న జర్నలిస్టులకు ఇప్పటికీ తగిన న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేస్తూ,"జీతం లేని జీతాగాండ్లుగా" జర్నలిస్టుల జీవితాలు త్యాగం చేస్తూ,జీవితాల్ని నెట్టుకొస్తున్న జర్నలిస్టులు ఎందరో,జర్నలిస్టుల హక్కుల సాధన కోసం డిజిటల్ మీడియా జర్నలిస్టు యూనియన్ డిఎం జే యూ సెప్టెంబర్ 20, 2024 న హన్మకొండ లో పురుడు పోసుకోవడం జరిగిందని, ఇందులో భాగంగానే ఈ నెల 17న మానుకోట జిల్లాలో డిజిటల్ మీడియా ఆవిర్భావ సభ,జెండా ఆవిష్కరణ నిర్వహణ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమానికి సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి,హన్మకొండ ఆర్ట్స్ అండ్ కళాశాల జర్నలిజం అధ్యాపకులు లక్కిరెడ్డి ఆదిరెడ్డి,తెలంగాణ సోషల్ మీడియా ఫోరం కన్వీనర్ దేశాయి కర్ణాకర్,లు తదితర వక్తలు పాల్గొనే ఈ ఆవిర్భావ సభకు జిల్లాలోని డిజిటల్ మీడియా జర్నలిస్టు మిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

## శివనామస్మరణతో మారుమోగిన నెక్కొండ శ్రీ రామలింగేశ్వరాలయం



**తొలిఅక్షరం/నెక్కొండ, నవంబర్ 15:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో శివనామ స్మరణతో మార్మోగిన నెక్కొండ శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం భక్తులు ధూప,దీప నైవేద్యాలతో దీపాలంకరణతో శ్రీరామలింగేశ్వర ఆలయంలో వికసించిన భక్తి పారవశ్యంలో కార్తీక పౌర్ణమి వేడుకలను నెక్కొండ ఆడపడుచులు కార్తీక పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.

## కాలయాపన కాదు న్యాయం చేయండి

**తొలిఅక్షరం/గోదావరిఖని: నవంబర్ 15:** సింగరేణి అధికారుల చర్యల వల్ల తీవ్ర మనస్థాపానికి గురవుతున్నాం...వీలైనంత తొందరగా మా పరిహారం మాకు అందించండి...రామగిరి మండల సుందిల్ల గ్రామ శివారులోని మైనింగ్ భూముల వ్యవహారం కాలయాపన పై రైతులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. ఇటీవల జనరల్ మేనేజర్ గ్రామానికి వచ్చి వీలైనంత తొందరగా కమిటీ వేసి పరిహారం చెల్లిస్తానని చెప్పారన్నారు. ఇప్పటికీ కార్యరూపం దాల్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులతో కలిసి జనరల్ మేనేజర్ జిల్లా కలెక్టర్ ని కలుద్దామని చెప్పారని, రైతులు జనరల్ మేనేజర్ ని కలవడం కొరకు ప్రయత్నించిన వారు అందుబాటులో లేకపోవడంతో రైతులు తీవ్ర నిరాశకు గురవుతున్నామని, మా గోడును జనరల్ మేనేజర్ లేకపోవడంతో శుక్రవారం ఏస్.ఓ.టు జిఎం ని కలిసి వినతి పత్రం అందజేశామని రైతులు తెలిపారు.

## రైతు బిడ్డకు సర్కార్ కొలువు..

**తొలిఅక్షరం/ఉట్కూర్:** నారాయణపేట జిల్లా ఊట్కూరు మండల పరిధిలోని ముగ్ధంపూర్ గ్రామానికి చెందిన వ్యవసాయ రైతు నరసింహులు శంకరమ్మ కూతురు శ్వేత గ్రూప్ 4 ఫలితాల లో ఉద్యోగం సాధించింది. మహిళా అభివృద్ధి శిశు సంక్షేమం లో స్టోర్ కీపర్ గా ఉద్యోగం సాధించిందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. శ్వేత కోటి ఉమెన్స్ కాలేజీలో బిఏ, ఉస్మానియా యూనివర్సిటీలో పిజి లో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పూర్తి చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన శ్వేత సొంత జిల్లా అయిన నారాయణపేటలో ఉద్యోగం పొందడం పట్ల గ్రామస్తులు శివ రాజు నారాయణ ఆంజనేయులు అశోక్ ల తో పాటు జలసాధన సమితి జిల్లా కో కన్వీనర్ నరసింహ హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## పర్మిషన్ లేకుండా సెల్ టవర్ నిర్మిస్తున్నారని గ్రామస్తుల ఆందోళన...

**తొలిఅక్షరం/కోరుట్ల నవంబర్ 15:** జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండ లం వెల్లుల్ల గ్రామంలో పర్మిషన్ లే కుండా సెల్ టవర్ నిర్మాణం చేపడు తున్నారని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు.ప లువురు మాట్లాడుతూ వెల్లుల్ల గ్రామంలోని 7,8,9,10 వార్డులకు అతిసమీపంలో రాజారెడ్డి అను వ్యక్తి అక్రమంగా సెల్ టవర్ నిర్మా ణం చేపడుతున్నాడని పలుమార్లు పోలీసులను సంప్రదించామని అ యిన నిర్మాణం చేపడుతు న్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నామ న్నా రు.రేడియేషన్ వల్ల ప్రమాదం ఉం దని నిర్మాణం నిలిపివేసి మమ్మల్ని రక్షించండి అంటు అధికారులను వేడుకుంటున్నామని అన్నారు.

## క్యూలైన్‌లో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య..!

- సాధారణ వ్యక్తి మాదిరిగా కంటి పరీక్షలు..

**తొలిఅక్షరం/పాల్వంచ, నవంబర్-15:** ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినా నిరాడంబర జీవనం గడిపే ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ఏళ్లు గడుస్తున్నా అదే ఒరవడి సాగిస్తున్నారు. సైకిల్‌పై వెళ్లడం, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించడం వంటివి ఆయన విషయంలో సర్వసాధారణంగా కనిపిస్తాయి. ఇదే క్రమాన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని ఎల్‌వీ ప్రసాద్ ఆస్పత్రిలో కంటి పరీక్షల కోసం బుధవారం ఆయన వచ్చారు. అక్కడ అందరితోపాటే ఓపీ చీటీ తీసుకుని వైద్యుల గది ముందు క్యూలో వేచి ఉండి తన వంతు వచ్చాక పరీక్ష చేయించుకు న్నారు. వార్డుమెంబర్, ఎంపీటీసీలే హంగూ ఆర్భాటాలతో జీవిస్తుండగా 25 ఏళ్లు ఎమ్మెల్యేగా కొనసాగిన గుమ్మడి నర్సయ్య విరుద్ధంగా వ్యవహరించడాన్ని పలువురు అభినందించారు.



# ఘనంగా మాలల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం

- డిసెంబర్ 1న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి
- ఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి మాల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం సభలో ఎమ్మెల్యేలు వివేక్ వెంకటస్వామి, కే.ఆర్ నాగరాజు పిలుపు




**తొలి అక్షరం/తిరుమలాయపాలెం నవంబర్ 15:** నయా బజార్ కాలేజీ నుండి పాత బస్టాండ్ జడ్పీ సెంటర్ ఇల్లందు క్రాస్ రోడ్డు మీదుగా మమతా రోడ్డులో గల ఈఆర్ఆర్ ఓయాసిస్ ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీగా తరలివచ్చారు. ఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి, మాల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం సభకు ముఖ్యఅతిథిగా చెన్నూరు ఎమ్మెల్యేలు వివేక్ వెంకటస్వామి, వర్ధన్నపేట ఎమ్మెల్యే మరియు తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషయిన్ అఫ్ మాల టీం రాష్ట్ర అధ్యక్షులు కే.ఆర్ నాగరాజు, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జీ.చెన్నయ్య లు హాజరైనరు ఈసభకు అధ్యక్షులుగా పల్లా రాజశేఖర్ అడ్వకేట్, కన్వీనర్ గుంతేటి వీరభద్రం వహించారు. దీనిలో మాల ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ డి సరవయ్య , సమతా సైనిక్ దళ్ దేశ ఉపాధ్యక్షులు దిగంబర్ కాంబ్లే , టీం రాష్ట్ర కార్యదర్శి మేకల రవీందర్, డాక్టర్ గోపీనాథ్, భీమ్ ఫౌండేషన్ అధ్యక్షులు మందాల భాస్కర్, ప్రముఖ గాయకులు రెంజర్ల రాజేష్ , పిల్లి బాలరాజు, తలమల హుస్సేన్, ఉద్యోగుల సంఘం నాయ కులు జంగం లక్ష్మణరావు, ముత్తమాల ప్రసాదు కార్యక్రమ నిర్వాహకులుగా వ్యవహరించినారు స్వర్ణకుమారి, డాక్టర్ బాబు రత్నాకర్, విజయలక్ష్మి తదితరులు హాజరయ్యి ప్రసంగించినారు ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూల నుండి పలు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు నాయకులు హాజరైనారు వీరితో పాటు వివిధ ప్రాంతాల నుండి మాల మహానాడు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరైనారు మాలల ఆత్మగౌరవం కోసం ఈ యొక్క కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మాల అస్తిత్వానికి దెబ్బగా ఉండే కార్యక్రమాల పట్ల అప్రమత్తంగా ఉండి చైతన్యవంతమై శక్తిని నిరూపించుకొని మనకు రావాల్సిన హక్కులు సాధన కొరకు పోరాడాలని వక్తలు పిలుపునిచ్చారు. ఎవరికీ వ్యతిరేకం కాదని కేవలం మాలలు ఆత్మగౌరవం కోసమే ఉద్యమి ంచాలని పలువురు తెలియజేశారు దీనిలో జగన్ సాయిబాబ, సురేష్ , రత్తయ్య , శంకర్, కృష్ణ శ్రీనివాస్ మొదలగు వారు హాజరైనారు

# ఆలయంలో భక్తులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి

- పర్వదిన ప్రత్యేక ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి







**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(తొర్రూర్ ప్రతినిధి)సాంబ,నవంబర్15:** పాలకుర్తి పట్టణంలోని స్వయంభు శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో కార్తిక పౌర్ణమి పర్వదినం సందర్భంగా సోమ నాధుడినీ దర్శించుకుని, భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి,మొక్కులు చెల్లించుకొన్ని,పర్వదిన ఏర్పాట్లను పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి హనుమాండ్ల యశశ్విని ఝాన్సీ రెడ్డి స్వయంగా పరిశీలించారు.ఆలయంలోనీ అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి కి ఘన స్వాగతం పలికారు.దర్శనం అనంతరం ఆలయ కమిటీ సభ్యులతో, అధికారులతో కలిసి పర్వదిన ప్రత్యేక ఏర్పాట్లు పరిశీలించీ, పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలని సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ.... నియోజకవర్గ ప్రజలందరికీ కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.కార్తీక పర్వదిన సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు.కార్తీక పౌర్ణమి పర్వదిన సందర్భంగా భక్తులు వేలాదిగా తరలివచ్చే అవకాశం ఉన్నందున అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు, భక్తులకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని, భక్తుల సౌకర్యాలు, సలహాల కోసం ప్రత్యేక ఏర్పాటు చేసి, పర్వదిన వేడుకలు పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలని సూచించారు. స్వామి వారి దివ్య,ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు.ఎమ్మెల్యే వెంట పార్టీ ముఖ్య నాయకులు, ఆలయ అర్చకులు,అధికారులు పాల్గొన్నారు.

# ప్రజలతో కలిసి కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని జరుపుకోవడం సంతోషకరంగా ఉంది

- సోమనాధుని పుణ్యక్షేత్రంలో భక్తులకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం
- ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి









**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో (తొర్రూరు ప్రతినిధి)సాంబ, నవంబర్ 15:** గిరి ప్రదక్షణ చేసి,అఖండ జ్యోతిని వెలిగించి నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.శుక్రవారం పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం,దక్షిణ భారతదేశంలోనే అఖండ జ్యోతిని వెలిగించే మూడోవ పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధిగాంచిన స్వయంభు శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో,గిరి ప్రదక్షణ చేసి, క్షీరాభిషేకం చేసి,వేద పండితుల మంత్రోత్సరణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి,మొక్కులు చెల్లించుకునిపాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి దంపతులు అశేష జనవాహిని మధ్య అఖండ జ్యోతిని వెలిగించారంఆలయంలోకి వస్తున్న ఎమ్మెల్యే దంపతులకు ఆలయ అర్చకులు పూర్ణ కుంభాలతో,వివిధ కళాబృందాల సాంస్కృతిక జానపద కోలాట నృత్యాలతో, స్వాగతం తెలుపుతూ ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ....కార్తీక పౌర్ణమి వేడుకలను భక్తులతో అశేష జనవాహిని మధ్య నిర్వహించుకోవడం సంతోషదాయ కమన్నారు. కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా దక్షిణ భారతదేశంలోనే అఖండ జ్యోతిని వెలిగించే మూడోవ పుణ్యక్షేత్రంగా పాలకుర్తి సోమనాథుడీ ఆలయం ప్రసిద్ధికెక్కిందన్నారు.ఆలయ ప్రధాన ముఖద్వారం నుండి ఓంకారేశ్వర స్వామి ఆలయం,కోనేరు,పంచ గుళ్ళు,శిరగిరి క్షేత్రం చుట్టూ,కొండపై శిఖరం వరకు పెద్ద ఎత్తున విద్యుత్ దీపాలు ఏర్పర్చినట్టు తెలిపారు.వివిధ జిల్లాల నుండి తరలివచ్చే భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లు చేసామని అన్నారు,దేవుని ఆశీస్సులతో ఈ పౌర్ణమి వెలుగులు అందరి జీవితంలోకి రావాలని కోరుకున్నట్లు తెలిపారు,భక్తకోటికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా అధికారులు అందుబాటులో, అప్రమత్తంగా ఉండాలని సూచించారు, పాలకుర్తి సోమనాధుని ఆశీస్సులతో ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.ఎమ్మెల్యే వెంట నియోజకవర్గ నాయకులు, అర్చకులు, అధికారులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ప్రయివేట్ పాఠశాలలో మైనర్ బాలికలపై లైంగిక వేధింపులు..?



**తొలి అక్షరం/బయ్యారం, నవంబర్ 15:**మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని ఓ ప్రయివేటు పాఠశాలలో ఇద్దరు మైనర్ బాలికలపై లైంగిక దాడి చెసి గర్భవతులను చేసి... గుట్టు చప్పుడు కాకుండా షెటిల్మెంట్ చేసుకొని అంతా సైలెంట్ గా సెటిల్ మెంట్ చేసినట్లు సమాచారం ...? ఆ ప్రయివేటు స్కూల్ ఏది...? షెటిల్మెంట్ చేసిన ఘనులు ఎవరు.? కొందరి వ్యక్తుల కనుసన్నలో నే జరిగినట్లు మండలంలోని ప్రజలు చర్చించు కుంటున్నారు.

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ పార్టీ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్



**తొలి అక్షరం/టేకుమట్ల, నవంబర్ 15:** ప్రియతమా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ ఆయన వెంట పలువురు నాయకులు పాల్గొన్నారు

## జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ జిల్లా కార్యదర్శిగా మెహమ్మద్ గౌస్ పాషాని నియామకం




**తొలి అక్షరం/కరీంనగర్, నవంబర్ 15:** కరీంనగర్ పట్టణంలోని తీగలగుట్టపల్లికి చెందిన మెహమ్మద్ గౌస్ పాషాని జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ జిల్లా కార్యదర్శిగా నియమించడం జరిగింది, తెలంగాణ ఇంచార్జి ఫర్హాన్ అజ్మ్ ఆదేశానుసారం, జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ చైర్మన్ మహమ్మద్ తాజోద్దీన్ ద్వారా ఆర్డర్ కాపీ ఇవ్వడం జరిగింది, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృధి సంక్షమా పథకాలను ప్రజలలో తుసుకెళ్తానని గౌస్ పాషా అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నేహాల్ అహ్మద్, మైనారిటీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ కలి మొద్దీన్, నగర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎండీ చాంద్, తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ ఆర్మ్ రిజర్వ్డ్ పోలీసుల సేవ కార్యక్రమం

**తొలి అక్షరం/కరీంనగర్,నవంబర్ 15:** ఉమ్మిడి కరీంనగర్ జిల్లా 1995 బ్యాచ్ ఆర్మ్ రిజర్వ్డ్ పోలీసులు ఒక సంఘంగా ఏర్పడి పలు సేవ కార్యక్రమాలు నిర్వ హిస్తున్నారు, ఈ నేపథ్యంలో ప్రభుత్వ అందుల ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థులకు బట్టలు ఆరేసుకునేందుకు షెడ్డు లేదని తెలుసుకొని సుమారు 50 వేల రూపాయలతో రేకుల షెడ్డును నిర్మించి, శుక్రవారం వాడుకలోకి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో 1995 బ్యాచ్ ఆర్మ్ రిజర్వ్డ్ పోలీసులు పాల్గొన్నారు.



## జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా పెండ్యాల రాజు

**• నియామక పత్రాన్ని అందజేస్తున్న జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్**



**తొలి అక్షరం/దుగ్గొండి,నవంబర్ 15:** నర్సంపేట నియోజకవ ర్గంలో దుగ్గొండి మండలం లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండలం నాచినపల్లి గ్రామానికి చెందిన పెండ్యాల రాజు వరంగల్ జిల్లా కార్యదర్శి గా కొనసాగుతుండగా వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ సూచన మేరకు పెండ్యాల రాజు ను జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గా నియమిస్తున్నట్లు గురువారం జాజుల శ్రీనివాస్ గౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా రాష్ట్ర కార్యదర్శి గా నియమితులైన పెండ్యాల రాజు మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ 30 సంవత్సరాల పోరాట ఫలితమే ఈ సమగ్ర కుల గణన అని అన్నారు. జనాభా ప్రాతిపదికన 56 శాతానికి పైగా ఉన్న బీసీ కులాలకు కాంగ్రెస్ పార్టీ గత ఎమ్మెల్యే ఎన్నికల్లో కామారెడ్డి సభలో రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ ప్రకారమే సమగ్ర కుల గణన చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని బీసీలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నా నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్, రాష్ట్ర నాయకులు భీమగాని యాదగిరి గౌడ్, కాసగాని తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలులో అలసత్వం వద్దు

**• కాజీపేట మండలానికి సంబంధించిన చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి, కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజయ శ్రీ - రజాలి • ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**



**తొలి అక్షరం/హనుమకొండ,నవంబర్ 15:** ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో అలసత్వం వద్దని, ఈ ప్రజా ప్రభుత్వం పార్టీలకు అతీతంగా పని చేస్తున్నదని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కాజీపేట తాసిల్దార్ కార్యాలయంలో కాజీపేట మండలానికి సంబంధించిన 31,47,48,61,62,63 డివిజన్ లకు చెందిన 48 మంది లబ్ధిదారులకు రూ. 4805568 ల కళ్యాణ లక్ష్మి/షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి,62,63 డివిజన్ కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజయశ్రీ– రజాలి అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. పేద కుటుంబాలకు ఈ పథకం ద్వారా లబ్ది చేకూరాలని రాష్ట్ర ప్రభుత్వం సంక్షోభంలో కూడా నిధులను మంజూరు చేస్తుందని అన్నారు.ఇంకా రానివారికి ఎటువంటి సందేహాలు అవసరం లేదని, త్వరలో మిగిలిన వారికీ కూడా అందించడం జరుగుతుందని అన్నారు. ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్న స్థానికంగా ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు అందుబాటులో ఉంటారని తెలిపారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా అందరికీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మామిండ్ల రాజు మాజీ కార్పొరేటర్లు అబూ బకర్, సుంచు అశోక్,డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు, సంతోష్, అసగర్, రమేష్,మహిళా అధ్యక్షులు నిలమ్మ, రజియా బేగం, నాయకులు ఇప్ప శ్రీకాంత్ ,బైరబోయిన రమేష్, కూకట్ల రమేష్, జక్కుల నవీన్, బైరబోయిన అశోక్, ప్రశాంత్,పోగుల శ్రీనివాస్,క్రాంతి భరత్,నవీన్, సమ్మయ్య, రవితేజ, రమేష్ మరియు తహసీల్దార్ భావ్ సింగ్, అధికారులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పత్తి, ధాన్యం కొనుగోలు తూకం విషయంలో రైతులని మోసం చేస్తే క్రిమినల్ కేసులు

**• ఒకరిపై కేసు నమోదు: సీఐ మల్లేష్**



**తొలి అక్షరం/చిట్యాల, నవంబర్ 15:** ధాన్యం, పత్తి కొనెటపుడు తూకం వేసే సమయంలో అవకతవకలు పాల్పడి రైతులని మోసం చేసినట్లయితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని చిట్యాల సిఐ మల్లేష్ తెలిపారు.చిట్యాల మండల పరిధిలో సంబంధిత అధికారుల నుండి ఎటువంటి పర్మిషన్ లేకుండా పత్తి కొనుగోలు చేస్తూ క్వింటాలికి 10 కిలోలు తక్కువ వచ్చే విధంగా ఉన్నటువంటి తూకం ఉపయోగిస్తూ పట్టుబడిన తూర్పటి అశోక్ ఏ అనిల్ R/o గొల్లపల్లి,జగిత్యాల వ్యక్తిపై చీటింగ్ కేసు నమోదు చేయడం జరిగిందన్నారు రైతులు కష్టపడి పండించిన పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన మార్కెట్లో గాని, లైసెన్సులు వ్యాపారస్తుల వద్ద గాని నమ్మకాలు జరుపుకోవాలని మరియు తూకం వేసే సమయంలో మోసపోకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని సిఐ మల్లేష్ సూచించారు. సమావేశంలో చిట్యాల ,ఎస్ఐ శ్రవణ్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా గ్యర్వి షరీఫ్ 11వ జెండా వేడుకలు..



**తొలి అక్షరం/హనుమకొండ ,15 :** హన్మకొండ మైనారిటీ అధ్యక్షుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మీర్జా అజీజ్ బేగ్ నివాసంలో 11వ షరీఫ్ జెండా పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. వరంగల్, హన్మకొండ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు, సీనియర్ నాయకుడు మీర్జా అజీజ్ బేగ్ నివాసంలో గ్యర్వి షరీఫ్ 11వ వేడుకలు ఘనంగా జరిగాయి. పెద్ద సంఖ్యలో వివిధ ప్రముఖులు, పండితులు పాల్గొన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణతో పాటు పుర ప్రముఖులు, ప్రముఖులు, పండితులు, పాల్గొన్నారు. పవిత్ర ఖురాన్ పఠనంతో వేడుక ప్రారంభమైంది. ఆ తర్వాత నాత్ ఫాతిహా పఠించిన తర్వాత నిషాన్ ముబారక్ బయటకు తీయబడింది. ఈ సందర్భంగా పాల్గొన్న స్థానికులు, ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి విన్నవించారు. అదే విధంగా పండితులు తమ ప్రసంగంలో హజ్రత్ గౌస్ ఆజం షేక్ అబ్దుల్ ఖాదిర్ జిలానీ జీవితం, బోధనలను హైలైట్ చేశారు. ఇస్లామిక్ బోధనలను అనుసరించడం, మానవాళికి సేవ చేయడం యొక్క ప్రాముఖ్యతను అతను పాల్గొనేవారికి హైలైట్ చేశాడు. ఈ సందర్భంగా మీర్జా అజీజ్ బేగ్ మీడియాతో మాట్లాడుతూ.. వేడుకల ప్రాధాన్యతను, ఆధ్యాత్మిక ఆశీస్సులను వివరించారు. ఇలాంటి సభలు మనిషి ఆధ్యాత్మిక వికాసానికి దోహదపడతాయని, ప్రజలకు మరింత దగ్గరవుతాయని అన్నారు. మీర్జా అజీజ్ బేగ్ మాట్లాడుతూ.. సమాజంలో సామరస్యం, మతాన్ని ప్రోత్సహించడానికి ఇటువంటి ఆధ్యాత్మిక సమావేశాలను నిర్వహించడం చాలా ముఖ్యమని అన్నారు. ఈ వేడుకల్లో పండితులు, మషాయిక్‌లు ప్రార్థన అనంతరం సభకు హాజరై ప్రత్యేక ప్రసంగం చేశారు. అతను ప్రజలకు పరస్పర ప్రేమ, సోదరభావం, సహనం నేర్పించాడు. దేశాభివృద్ధి, శాంతి, శ్రేయస్సు కోసం ప్రత్యేక ప్రార్థనలతో వేడుక ముగిసింది. ఈ సమ్మేళనంలో కార్పొరేటర్ శ్రీమాన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అబూబకర్, మహమ్మద్ హాజీ తదితర కార్పొరేట్లు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు జన్మదిన వేడుకలు



**తొలి అక్షరం/చిట్యాల, నవంబర్ 15:** చిట్యాల మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో జయశంకర్ భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గూట్ల తిరుపతి మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి పేదల పక్షాన అనేక పోరాటాలు చేసి ప్రజా నాయకునిగా ప్రజా సేవకుడిగా పనిచేశారని ఈ నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మహా నాయకుడు గండ్ర సత్తన్న గడిచిన 10 నెలల్లో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను తీసుకువచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలే తన వృత్తి వ్యాపారం అని తలచి నిత్యం సేవలందిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య ,జిల్లా కార్యదర్శి చిలకల రాయకుమురు ,జిల్లా ఉపాధ్యక్షులు తాడుక కుమార్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ,మూలశంకర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కోరయ్య, టౌన్ కమిటీ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్ మండల యూత్ అధ్యక్షులు అల్లకొండ కుమార్ బీసీ సెల్ ఎస్సీ సెల్ ఎస్టీ సెల్ అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్.నాయకులు గంగాధరి రవీందర్. చిలుముల రాజమౌళి. బుర్ర మల్లేష్ గౌడ్. అల్లం రాజు. తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు తీపికబురు చెప్పిన ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు...



**తొలి అక్షరం/బయ్యారం, నవంబర్ 15::** కేంద్రంలోని 58మంది జర్నలిస్టులకు గత ప్రభుత్వం ఇంటి స్థలాలను మంజూరు చేసింది. ఆప్లాట్ ల వద్ద విద్యుదీకరణ పనులకు గాను ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు తన నిధులు నుండి రూ. 10లక్షలు మంజూరు చేసి కార్తీకపౌర్ణమి వేళ జర్నలిస్ట్ లకు తీపికబురు అందజేశారు. అందుకు సంబందించిన ప్రొసీడింగ్ ఆర్డర్ ను జర్నలిస్ట్ లకు అందజేశారు. జర్నలిస్ట్ లు ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు ను సత్కరించి దన్యవాదాలు తెలియజేశారు. జర్నలిస్ట్ ల కోసం తన నిధుల నుండి రూ. 10లక్షలు మంజూరు చేసిన ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు కు టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅద్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు.

## సమతా భావం, సమానత్వం, నిస్వార్ధ సేవకు ప్రతీక గురునానక్ దేవ్ జీ..

**• గురుద్వారాను సందర్శించిన సుడా ఛైర్మన్ నరేందర్ రెడ్డి.. ప్రత్యేక పూజలు**




**తొలి అక్షరం/కరీంనగర్, నవంబర్ 15 :** దేవుడు ఒక్కడే అని ఏక్ఓంకార్ సందేశంతో సమానత్వాన్ని బోధించి మానవాళికి సత్యం, అహింసలతో కూడిన ప్రేమ మార్గాన్ని చూపించిన గురునానక్ దేవ్ జయంతి, గురు పౌర్ణమి పురస్కరించుకుని సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేంద్రరెడ్డి నగరంలోని గురుద్వారాను సందర్శించారు. నగర కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు సర్దార్ ధన్నా సింగ్ ఆహ్వానం మేరకు గురుద్వారాను సందర్శించిన నరేందర్ రెడ్డి ఆమహనీయులను స్మరిస్తూ సిక్కు ప్రజలందరికీ గురుపరబ్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. గురునానక్ జయంతి సందర్భంగా సూడా ఛైర్మన్ హోదాలో మొదటిసారి గురుద్వారాకు విచ్చేసిన నరేందర్ రెడ్డికి సిక్కు మత గురువులు ఘనస్వాగతం పలికి. సత్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయుల నరనరాన దేశభక్తిని పెంపొందించిన గొప్ప వ్యక్తి గురునానక్ అని అన్నారు..భారతీయుల్లో దేశభక్తిని పెంపొందించిన వ్యక్తి గురునానక్ అని కొనియాడారు. గురునానక్ స్ఫూర్తితోనే వేలాది మంది సిక్కులు దేశ రక్షణకు కృషి చేస్తున్నారని చెప్పారు.

## మార్కండేయ పద్మశాలి సేవా సంఘం ఎన్నిక

**• అధ్యక్షులు యాకసాయన్న**



**తొలి అక్షరం/ఖానాపూరం, నవంబర్ 15:** ఖానాపురం మండలం ధర్మరావుపేట బుధరావుపేట మంగళ వారి పేట గ్రామాల మూడు గ్రామాల పద్మశాలి కులస్తులు అందరూ కలిసి మార్కండేయ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులుగా లింగబత్తుల యాకసాయన్న,ఉపాధ్యక్షులుగా దేవులపల్లి నరసయ్య, ప్రధాన కార్యదర్శిగా అడ్లగట్ల ప్రసాద్,కోశాధికారిగా చిట్యాల దయాకర్,గౌరవ అధ్యక్షులుగా కోడం రమణ, కార్యవర్గ సభ్యులుగా పరిష రవి బింగి రాజు. కుసుమ శ్రీనును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది.ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు కుల కుల సభ్యులందరికీ ధన్యవాదములు తెలుపుతున్నాను సంఘ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని తెలియజేస్తున్నాను. చిట్యాల వీరన్న కందగట్ల బిక్షపతి లింగ బత్తుల హరీష్ అడ్డగట్ల కృష్ణ కుసుమ సతీష్ కొలను బాలరాజు సుమను రాము తదితర కుల సభ్యులు పాల్గొన్నారు.

## గండ్ర సత్యన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న ఎర్రబెల్లి పున్నం చందర్ రావు



**తొలి అక్షరం/మొగుళ్ళపల్లి, నవంబర్ 15:** భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఎర్రబెల్లి పున్నం చందర్ రావు శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాల యంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి..పుష్పగుచ్ఛం అందించి..జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తనను నమ్ముకున్న వారి కోసం నిరంతరం కష్టపడే తత్వం కలిగిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు , ఆ దేవుని దీవెనలతో నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించాలని, ప్రజల ఆశీస్సులతో మరింత ఉన్నతమైన స్థానంలో నిలవాలని ఆయన ఆకాంక్షించారు.

## ఏపీఎస్ ఆర్టీసి బస్సుల్లో ప్రయాణించే సీనియర్ సిటిజన్లకు 25% రాయితీ...

**తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 15 :** ఆర్టీసీ బస్సుల్లో వృద్ధులకు 25% రాయితీ బస్సుల్లో ప్రయాణించే సీనియర్ సిటిజన్లకు 25%రాయితీ ఇవ్వనున్నట్టు ఏపీఎస్ ఆర్టిసి ప్రకటించింది ఏ రాష్ట్రానికి చెందిన వారైనా ఏఆర్టిసి బస్సుల్లో నైనా ఈ రాయితి తో ప్రయాణించే వీలుంటుంది. సీనియర్ సిటిజన్లకు 60 ఏళ్లు వయస్సు పైబడి ఉండాలి ఆధార్ కార్డు, సీనియర్ సిటిజన్ ఐడి కార్డ్, పాన్ కార్డు, ఓటర్ ఐడి, పాస్పోర్ట్, రేషన్ కార్డ్, వీటిలో ఏదైనా చూపించాల్సి ఉంటుంది ఇది ఫిజికల్ లేదా డిజిటల్ రూపంలో నైనా చూపించవచ్చు.

## పలు దొంగతనాల కేసులో ఒకరి అరెస్ట్

**• సిఐ క్రాంతి కుమార్**

**తొలి అక్షరం/పరకాల, నవంబర్ 15:** హనుమకొండ జిల్లా పులివెలుపుల గ్రామానికి చెందిన మిరియాల భాస్కర్ పలు దొంగతనాలు చేసిన కేసులో శుక్రవారం అతని వద్ద నుండి 169.81 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకుని అరెస్టు చేసినట్లు పరకాల సిఐ క్రాంతి కుమార్ తెలిపారు. వివరాల్లోకి వెళితే.. ఎస్సైలు రమేష్, శివ, కృష్ణ తమ సిబ్బందితో కలిసి వెలంపల్లి రోడ్ లోని రాజంపేట స్టేజి వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో ద్విచక్ర వాహనంపై ఒకతను అనుమానాస్పదంగా పోలీసు వారిని చూసి పారిపోయే ప్రయత్నం చేయగా, అతనిని పట్టుకొని, విచారించగా నా పేరు మిరియాల భాస్కర్ (30) తండ్రి నాగమల్లు, కులం వడ్డెర, వృత్తి కూలి అని, హనుమకొండ జిల్లా పులివెలుపుల గ్రామానికి చెంది న తాను కూలి పనులు చేస్తూ జీవిస్తూ ఉండే వాడినని, తన కుటుంబ పోషణకు అవి సరిపోకపోవడంతో తక్కువ సమయ ంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే దురుద్దేశంతో దొంగత నాలు చేస్తున్నానని భాస్కర్ కలిపినట్లు పోలీసులు తెలిపారు. అతని వద్దనుండి టు వీలర్, ఫోన్, 169.81(వీటి విలువ రూ. 6,80,000)బంగారం స్వాధీనం చేసుకొని అరెస్టు చేసినట్లు సిఐ క్రాంతి కుమార్ తెలిపారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహ రించిన సీఐ,ఎస్ఐ, సిబ్బందిలను డిసిపి అభినందించారు.